


# తాబేలు గెలుపు

ప్రతాప వెంకట సుబ్బారాయుడు

భద్రాచలం అడవిలోని జంతువులన్నీ సమావేశమయ్యాయి. ముందుగా నక్క మాట్లాడుతూ, "ఎప్పటిలా గానే ఈ సంవత్సరం కూడా మన జంతువులకి పోటీలు ఏర్పాటు చేశాం. ఇప్పటి నుండి మూడు నెలల తర్వాత సంగీతం, నృత్యం, పరుగు, ఈత, మల్లయుద్ధం, తదితర అంశాల్లో పోటీలు పెట్టడం జరుగుతుంది. విజేతలకి మృగరాజు చేతుల మీదుగా బహుమతి ప్రదానం ఉంటుంది." అని చెప్పింది. ఆ విషయం విన్న జంతువులన్నీ సంబరంగా ఎగురుతూ పోటీల్లో తమ పేర్లు నమోదు చేయించుకోసాగాయి.

అప్పుడే ఆశ్చర్యకరమైన విషయం ఒకటి జరిగింది. పరుగుల పోటీలో ఈసారి తాబేలు తన పేరు కుందేలుకి పోటీగా నమోదు చేసుకుంది. జంతువులన్నీ తాబేలుని వెక్కిరించసాగాయి. కుందేలు గర్వంగా అక్కడ్నుంచి వెళ్లిపోయింది. మూడు నెలల తర్వాత పోటీలు ప్రారంభమయ్యాయి. కుందేలు, తాబేలు కూడా సిద్ధమయ్యాయి.



'ఒకప్పుడు తన ముత్తాత, "తాబేలు నన్నేం ఓడిస్తుందిలే " అని ఒక చెట్టు మొదట్లో కునుకు తీసేసరికి తాబేలు గెలిచింది. అది తెలిసే కాబోలు,ఈ తాబేలు నామీద పోటీకి పేరిచ్చింది. " అనుకుని పోటీకి సన్నద్ధురాలయింది.


ఉత్కంఠగా జరిగిన ఆ పోటీలో అందరి అంచనాలకి భిన్నంగా తాబేలు గెలుపొందింది.

మృగరాజు చేతుల మీదుగా బహుమతి అందు కున్న తాబేలుని జంతువులన్నీ ' గెలుపుకి కారణమేమిటని ' ముక్త కంఠంతో అడిగాయి. మృగరాజు కూడా చెప్పమని అడగడంతో గాబేలు చెప్పడం మొదలుపెట్టింది.

"ప్రకృతిలోని జంతువులకి కొన్ని బలహీనతలుంటాయి.వాటిని తలుచుకుని బాధపడుతూ కూర్చునే కన్నా నిరంతర సాధనతో ఎలా

అధిగమించాలాని ఆలోచించాలి. నేను కూడా ఈ మూడు నెలలు పోటీ గెలవాలన్న పట్టుదలతో , అకుంఠిత దీక్షతో సాధన చేశాను. ఒకవేళ అంత కఠోర సాధన చేసిన నేను ఓడిపోయినా గర్వంగానే భావించేదాన్ని. కుందేలు తనకి ప్రకృతి సిద్ధంగా వచ్చిన వేగం తప్ప సాధన మీద దృష్టి పెట్టలేదు. నేను పరిగెట్టలేనన్న ధీమా తనది. నా నింతర సాధనే ఈనాడు నన్ను గెలిపించింది. " అంది. జంతువులన్నీ జప్పట్లు కొట్టి తమ హర్షాతి రేకాన్ని ప్రకటించాయి. కుందేలు మనస్ఫూర్తిగా తాబేలుని అభినందించింది.

**నీతి : అచంచలమైన ఆత్మవిశ్వాసం, అకుంఠిత దీక్షా, సాధనతో ఎలాంటి బలహీనతనైనా జయించవచ్చు.**



Add a comment...

Post to Facebook    Posting as Sai Somayajulu (Change)    Comment

**Sairam Akundi Cartoonist** · Top Commenter · Alagappa University
నీతిదాయకమైన కథని అందించినందుకు ధన్యవాదాలు సర్! ఎప్పటిలాగే మాధవ్ గారి బొమ్మలు కనులకు విందు చేసాయి!
Reply · Like · Follow Post · 3 hours ago

**Tvs Sastry** · Top Commenter
చక్కని నీతిని అతి చక్కగా చెప్పినందుకు అభినందనలు వెంకట సుబ్బారాయుడు గారు
Reply · Like · Follow Post · 8 hours ago

**Naramsetti Umamaheswararao** · Top Commenter · Andhra University, Visakhapatnam
కథలో నీతిని చక్కగా వివరించారు.
Reply · Like · Follow Post · 3 hours ago

**Kbs Kumar** · Scriptwriter/Director at Story Writer
Katha chinnadi - sandesam peddadi. Abhinandanalu.
Reply · Like · Follow Post · 6 hours ago

Facebook social plugin

## మరిన్ని కథలు


- **వంశీకి నచ్చిన కథ - చూపు** - డా. ఎం. హరికిషన్
- **పూర్ణయ్య పౌరోహిత్యం** - హైమా శ్రీనివాస్
- **విషబీజం** - మౌద్గల్యస

©All rights reserved to gotelugu